ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 29 జులై , 2025 | పేజీలు : 04


## విద్యార్థులకు నాణ్యమైన భోజనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. సోమవారం మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి వంటగదిని పరిశీలించి విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన తాగునీరు అందించడంతో పాటు పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదులకు వెళ్లి విద్యార్థినిలు ప లు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. స్పెషల్ ఆఫీసర్ పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు పోచంపల్లిలో రేషన్‌కార్డుల పంపిణీ

### లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ భాస్కరరావు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా ఇరిగేషన్ సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేడు పోచంపల్లికి రానున్నట్లు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అధికారిక ప్రకటనలో వెల్లడించారు. పోచంపల్లి పట్టణం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం మూడు గంటల తర్వాత జరిగే బహిరంగ సభలో లబ్దిదారులకు మంత్రి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఆయనతోపాటు నల్లగొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. ప్రకటన వెలువడిన దరిమిలా యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు, ఆర్డీవో శేఖర్ రెడ్డి పోలీసు యంత్రాంగం సభస్థలిని హెలికాప్టర్ హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించి తనిఖీ చేశారు. కాంగ్రెస్ ఉన్నత అధినాయకత్వం పార్టీ శ్రేణులు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సంక్షేమ పథకాలు పొందిన లబ్ధి పొందిన వారులతో పాటు భారీ సంఖ్యలో పాల్గొనేటట్లు సభను విజయవంతం దిశా నిర్దేశం చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారీ విజయం దిశగా దూసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ అధికార పార్టీ చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజాకర్షక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి గట్టిగా వినిపించేందుకు మంత్రి ఆకస్మిక పర్యటన ఖరారు కావడం విశేషం. ఎండిఓ భాస్కర్ డిప్యూటీ తాసిల్దారు నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకటరెడ్డి వివిధ శాఖల ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు.



## 7వ ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ:** హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ సమీపంలోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో రాష్ట్ర ఎస్సి, ఎస్టి మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశంలో దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటి స్పీకర్ రామచంద్రనాయక్, ఆదివాసి గిరిజన ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యానాయక్, స్పెషల్ సీఎస్ వికాస్‌రాజ్, గిరిజన శాఖ కార్యదర్శి శరత్, గిరిజన సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఫుడ్‌సేఫ్టీ ఆఫీసర్‌కు పిహెచ్‌డి పట్టా

**ప్రజాపక్షం/ నల్లగొండ :** జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నిమ్మల శివ శంకర్ రెడ్డికి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌పై పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి పట్టా పొందారు.నల్లగొండ జిల్లా గుడిపల్లి గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ రెడ్డి, వజ్రమ్మ దంపతుల కుమారుడు శివ శంకర్ రెడ్డి తన ప్రాథమిక విద్యను అమ్మమ్మ గ్రామమైన అన్నారెడ్డిగూడెంలో ప్రారంభించి తరువాత జాతీయ స్థాయి పోటీ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి హర్యానా రాష్ట్రం (కర్నాల్)లోని జాతీయ స్థాయి ప్రఖ్యాత సంస్థ నేషనల్ డైరీ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జెఆర్‌ఎఫ్‌తో పీజీ పూర్తి చేశారు. అనంతరం ఏపీ టీస్ సెట్,యూజీసీసిఎస్ఐఆర్ నెట్ ఉత్తీర్ణత సాధించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ బయోకెమిస్ట్రీ విభాగంలో డాక్టర్ రాజు పాడియా పర్యవేక్షణలో,స్ట్రెప్టోజోటోసిన్ ప్రేరిత మధుమేహ ఎలుక మోడల్స్‌ను ఉపయోగించి ఇన్‌విట్రో,ఇన్‌వైవో అధ్యయనాల్లో ఇన్సులిన్ నిరోధాన్ని తగ్గించేందుకు ఔషధ లక్ష్యాలుగా పనికివచ్చే వృక్ష ఆధారిత సమ్మేళనాల స్క్రీనింగ్, గుర్తింపు,లక్షణ నిర్ధారణ" అనే శీర్షికతో పరిశోధన జరిపారు. ఈ పరిశోధనల ఫలితంగా ఉస్మానియా యూనివర్సిటీ వారు పిహెచ్‌డి పట్టా అందజేశారు.ప్రస్తుతం శివ శంకర్ రెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. పిహెచ్‌డి పొందినందుకు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి శాస్త్రవిజ్ఞానంతో పాటు విధుల్లో సమతౌల్యం పాటిస్తూ పరిశోధన కొనసాగించినందుకు అభినందనలు తెలిపారు.






## కూరాకుల వెంకటయ్య మృతి బాధాకరం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సిపిఐ మండల కౌన్సిల్ మెంబర్ కూరాకుల వెంకటయ్య మృతి బాధాకరం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కూరాకుల వెంకటయ్య గుండెపోటుతో సోమవారం మరణించాడు. ఆయన పార్థివ దేహానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి, కల్లు చరణ్‌రెడ్డి, సోమ్లానాయక్, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థిని ఎంబిబిఎస్ కలకు రెక్కలు

### 'నీట్' కోచింగ్‌కు ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయం

**ప్రజా పక్షం/చిట్యాల:** తల్లిదండ్రుల కోల్పోయిన దుఃఖాన్ని చదువుతో మర్చిపోయింది. ఇంటర్మీడియట్ బైపీసీలో మెరిసింది. కానీ ఆర్థిక స్థితి అడుగడుగునా అడ్డుపడింది. ఎంబీబీఎస్ చేయాలన్న కల వేదనగా మారబోయింది. అదే సమయంలో దాతృత్వం చూపిన ఎమ్మెల్యే వేముల వీరేశం దారి చూపాడు. ఆమె ఆశలకు నిజంగా రెక్కలు వచ్చాయి. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన మస్కు నందిని చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయింది. పెద్దమ్మ, మేనమామ ఆధారంగా చదువుకుంటూ ఇంటర్ బైపీసీలో 989 మార్కులు సాధించింది. ఎంబీబీఎస్ చేస్తానన్న లక్ష్యం చెదరకుండా పట్టుదలగా ఉన్న ఆమె... నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకోవాలనుకుంది. కానీ రూ.1.85 లక్షలు ఫీజు కట్టే పరిస్థితి లేకపోవడంతో ఇంటికే పరిమితమైంది. ఈ విషయం తెలుసుకున్న ఆగ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆవుల సుందర్ యాదవ్ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, పేద విద్యార్థిని నీట్ కోచింగ్‌కు కావలసిన మొత్తం రూ.1.85 లక్షల ఫీజును భరిస్తామని ప్రకటించారు. దీంతో సోమవారం నందినిని హైదరాబాద్‌లోని అపోలో మెడికల్ అకాడమీలో చేర్పించారు. ఎంబీబీఎస్ పూర్తయిన తరువాత నా మొదటి క్లినికల్ గది ఎమ్మెల్యే కోసమే ఉంటుంది. జీవితాంతం ఎమ్మెల్యే వేముల వీరేశంకు రుణపడి ఉంటాను అంటూ నందిని భావోద్వేగానికి లోనైంది.





## రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ రామన్నపేట:** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి బాణా సంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జినుకల ప్రభాకర్, పున్నా జగన్మోహన్, పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్, పూస బాలనర్సయ్య, గంపల రామచంద్రారెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, ఎండి.రేహాన్, మాదూరు జ్యోతి, వనం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేయాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** ఎస్సి సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధికే ఖర్చు చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు మేడి పాపన్న ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా కేటాయింపులు వచ్చిన నిధులను ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించకుండా ఎస్సి ల అభివృద్ధికి కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వినతి అందజేసిన వారిలో జాతీయ ఉపాధ్యక్షులు కంబాలపల్లి వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాషయ్య, రాష్ట్ర నాయకులు యేసయ్య, నాగయ్య, జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు దూరం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** యువత చెడు వ్యసానాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేట పట్టణ సిఐ వెంకటయ్య అన్నారు. సోమవారం తాళ్లగడ్డలోని తెలంగాణ బాలుర గురుకుల కళాశాలలో పోలీస్ కళాబృందం ద్వారాపోలీస్ ప్రజా బరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలు, గంజాయి మత్తు పదార్థాలను నిర్మూలించడం, ఆకతాయి వేధింపులను అరికట్టడం, చెడు నడవడిక కలిగిన వారిని చట్ట పరిధిలోకి తీసుకొచ్చి మార్పు తేవడం, నూతన చట్టాల అమలు నేరాలకు పాల్పడితే శిక్షలు తప్పవని సిఐ అవగాహన కల్పించారు. పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం అనునిత్యం పని చేస్తుందని అన్నారు. సామాజిక అంశాలపై పోలీస్ కళాబృందం వారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపాల్ యాదయ్య, ఎస్ఐ ఏడుకొండలు, పోలీస్ కళాబృందం సిబ్బంది పాల్గొన్నారు.




# వైశ్యుల వాటా తేల్చాల్సిందే

**ప్రజాపక్షం/హాలియా** : జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాలని వైశ్య రాజకీయ రణభేరి చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ అన్నారు.ఆగస్టు మూడో తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ హాలియాలోని లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో స్థానిక వైశ్యులతో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైశ్య వికాస వేదిక , వైశ్య రాజకీయ రణభేరి చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాలన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ లో వర్గీకరణ తేవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ రణభేరి ద్వారా వైశ్యుల ఆత్మగౌరవ హక్కుల సాధనకై పోరాటం చేస్తున్నట్టు చెప్పారు.వైశ్య రాజకీయ రణభేరిలో మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు సాగుతూ వైశ్యుల గొంతును లేవనెత్తాలన్నారు.



ఆగష్టు మూడవ తేదీన ప్రతి వైశ్యుడు కుటుంబ సభ్యులతో కలిసి ఈ రణభేరికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చీదళ్ల లింగయ్య, వీరమల్ల కృష్ణయ్య, వెంపటి శ్రీనివాస్, మంచుకొండ ప్రభాకర్, మిట్టపల్లి శ్రీనివాస్, చాణక్య, అట్లం రవి, రామ్మోహన్, వెంకట శ్రీనివాస్, చేపూరి కృష్ణయ్య, వైశ్య వికాస సహపాదారు బుక్కా ఈశ్వరయ్య, చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, చిట్టిప్రోలు యాదయ్య , తేలుకుంట్ల రాంబాబు, మారం రవీందర్, తేలుకుంటు రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ బెలిదే అశోక్ ,హాలియా వాసవి క్లబ్ అధ్యక్షుడు గట్టు వెంకటేశ్వర్లు, వీరమల్ల కళావతి, శోభన్ బాబు,సముద్రాల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## భిక్షపతి గౌడ్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మండలం ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు బొడిగె భిక్షపతి ఇటీవల గుండె సంబంధిత అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది డాక్టర్ల సలహా మేరకు ఇంటి వద్ద ఉంటున్నారు. సోమవారం అతనిని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



గ్రామశాఖ అధ్యక్షుడు నూనె ముంతల సంతోష్ గౌడ్, సీనియర్ నాయకులు చాడా శశిధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్, ఓర్సు యాదగిరి, పంతుల రవీందర్, బొడిగె మధు పాల్గొన్నారు.

## అక్రమ కల్తీ మద్యం తయారు చేసి అమ్మేవారిపై కఠిన చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ నియోజకవర్గంలో అక్రమ కల్తీ మద్యం తయారు చేసి అమ్మిన వారిపై ఎక్సైజ్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అన్నారు. సోమవారం కోదాడ ఎక్సైజ్ శాఖ వద్ద బిఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ మద్యం రోజు రోజుకు నియోజకవర్గంలో విచ్చలవిడిగా అమ్ముతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఇంత వరకు లైసెన్స్ దారులపై ఎటువంటి కేసులు పెట్టకుండా వదిలేశారని ఆయన విమర్శించారు. అంతేకాక కోదాడ పట్టణంలో విచ్చల విడిగా బెల్టుషాపులు వెలిశాయని, ఏసందు చూసిన గుడి, బడి మసీదు చర్చి అనేది లేకుండా ఎక్కడపడితే అక్కడ బెల్టుషాపులు వెలిశాయని అన్నారు. అంతేకాక ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టణంలో యువతకు అమ్ముతున్నారని గంజాయిని నిర్మూలించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎక్సైజ్ పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిట్టల భాగ్యమ్మ, మేదర లలిత, కర్ల సుందర్‌బాబు, దొంగరి శ్రీనివాస్, సంపెట ఉపేందర్‌గౌడ్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య, షేక్ ఆరీఫ్, బడేమియా, వెంకటనారాయణ, కుడుముల సైదులు, షేక్ నాగులమీరా, రవికుమార్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ని వీడి బిఆర్ఎస్‌లోకి వలసలు

**ప్రజాపక్షం/దేవరకొండ;** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలంలోని చింతచెట్టు తండా, వద్యతండా, జేత్యతండా, పుల్ సింగ్ తండాలకు చెందిన 200 మంది యువకులు, రైతులు, మహిళలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రవీంద్రకుమార్ బిఆర్ఎస్ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20నెలలు గడిచిన దేవరకొండ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అని, బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నిధులకు మరోసారి శంకుస్థాపన చేశారని పేర్కొన్నారు. దేవరకొండలో కోటి రూపాయల ప్రజాధనం వృధా చేశారని కాంగ్రెస్ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన తెలిపారు.



పార్టీలో చేరిన వారిలో యువ నాయకులు దేవేందర్, మాజీ సర్పంచ్ బద్రు, మాజీ ఉ పసర్పంచ్ భాగ్యమ్మ, పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మ పతి, శివ తదితరులు ఉన్నారు. పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దస్రునాయక్, రైతు బంధు మాజీ అధ్యక్షులు లింగారెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తులసీరాం, సత్యం, మాజీ సర్పంచ్‌లు రమేష్, బలరాం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసీల హక్కులను కాపాడాలి

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** భారత రాజ్యాంగంలో కల్పించబడిన జీవించే హక్కును భావ ప్రకటన స్వేచ్ఛలను మోడి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో హరించి వేస్తుందని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆదివాసిల హక్కుల పోరాట సంఘీభావం వేదిక జిల్లా కన్వీనర్ ఎల్. భద్రయ్య, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చింతరెడ్డి సుధాకర్‌రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులను కాపాడాలని ఆపరేషన్ కగారను నిలిపివేయాలని ఆగస్టు 2న నూతన్‌కల్ మండల కేంద్రంలో సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో జరిగే సదస్సులో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, మేధావులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు మాధవరెడ్డి, నాయకులు ఆవుల నాగరాజు, ఎం. వెంకటరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, దప్పు రామన్న, తిరుమలేష్, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

## బిటి రోడ్డుకు మరమ్మతులు చేయాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట నుంచి పెద్దకాపర్తి వరకు గుంతలమయంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న బీటీ రోడ్డును వెంటనే మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ సర్పంచ్ జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. గ్రామ ప్రజలతో రోడ్డుపై నిరసన తెలిపి అనంతరం ఆర్‌అండ్‌బీ డీఈ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం డీఈ సురేందర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వందలాది వాహనాలు వెళ్తున్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో రాత్రి వేళల్లో లోతైన గుంతల మధ్య ద్విచక్ర వాహనాలు పడి ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణాలు నరకకూపంగా మారుతున్నాయని అనేక సార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించినా చలనం లేకుండా పోతుందని ప్రాణాలతో చెలగాటమాడవద్దని తెలిపారు. వెంటనే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చి సమస్యను పరిష్కరించాలని, నూతన రోడ్డును కూడా నిర్మించాలని అన్నారు. స్పందించిన డీఈ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరించాలని తాత్కాలిక మరమ్మతులు చేస్తామని రోడ్డు వెడల్పు కోసం ఇప్పటికే ప్రతిపాదన పంపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు ఎర్ర కాటమయ్య, బాలగోని నరసింహా, గోపగోని సహదేవ, పొట్లచెరువుల నాగయ్య, శనగండ్ల వెంకటేశ్వర్లు, ఎర్ర రామలింగం, గుజుల సంజీవరెడ్డి, గుణగంటి మల్లేశం, గోలి అంజయ్య, చానకొండ రామచంద్రం, జల్లెల మల్లేశం, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి స్వామి, బాత్క భిక్షం, బత్క మారయ్య, తీర్పాల మల్లయ్య, సత్తయ్య, మల్లేశం, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి పర్యటన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర భారీనీటి పారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖా మాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించనున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డులను మంత్రి పంపిణీ చేయనున్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో అంతర పాఠశాలల స్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ టోర్నమెంట్ ఎస్‌పీఆర్ స్కూల్, కాకతీయ స్కూల్స్ మధ్యలో మ్యాచ్‌కు టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు దేహదారుఢ్యాన్ని ఆత్మస్థైర్యాన్ని కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుతాయని దీనివల్ల పిల్లలు సమాజంలో అన్నిరకాలుగా గుర్తించబడుతారని, లౌకిక భావాన్ని పెంచుతాయన్నారు. కార్యక్రమంలో యంగ్ క్రికెటర్స్ క్లబ్ అధ్యక్షుడు ఎన్‌ఎస్పీ శ్రీనివాస్, అడబత్ అశోక్, రవి, ఆతీఫ్, నిర్వాహకులు మాయిద్, నూకల వేణు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డి. బ్రహ్మాచారి మాట్లాడుతూ షీటీం కూడా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఒక భాగమని,విద్యార్థులు ఏదైనా తప్పు చేస్తే నేరుగా షీటీం వారికి తెలియజేయాలన్నారు. షీటీం సభ్యురాలు సాయిజ్యోతి మాట్లాడుతూ షీటీం గురించి వివరించారు. అలాగే వాట్సాప్,స్నాప్ చాట్,ఇన్‌స్టాగ్రాం యాప్‌ల వినియోగం ద్వారా జరిగే లాభనష్టాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, నరసింహారాజు, నాగుల్‌మీరా, రమణారెడ్డి, రవిబాబు, శోభారాణి, ఉపేంద్ర, మహేష్, తేజ, శ్రీకాంత్, జ్యోతి, రామూర్తి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ నరసింహారావు పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగంపై విచారణ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ నిధులు దుర్వినియోగం చేసిందన్న అభియోగంపై సోమవారం డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్, అకౌంటెంట్ సుధాకర్‌తో కలిసి విచారణ జరిపారు. శుక్రవారం మాజీ ఎంపీపీ బారాస రాష్ట్ర నాయకుడు అనంత రాజు గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

## ఆయిల్ పామ్‌పై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/వేములపల్లి:** రైతుల అభివృద్ధి కోసం ఆయిల్ ఫామ్ సాగులో మెలకువల పై అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈఓ నితిన్ నాయక్ తెలిపారు, మంగళవారం ఉదయం 10 గంటలకు వేములపల్లి లోని రైతు వేదికలో రైతులకు ఆయిల్ ఫామ్ పై పూర్తి అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు మండల పరిధిలోని రైతులందరూ పాల్గొని ఆయిల్ ఫామ్ సాగులో ఎస్‌సి,ఎస్‌టిలకు 100 సబ్సిడీ అలాగే. బీసీ,ఓసీ రైతులకు 90 సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు.

# దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఎస్‌సి డెవలప్మెంట్ శాఖకు 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాది గ ఆదేశానుసారం సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళితుల కుటుంబానికి 12, లక్షల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుండి లాక్కున్న అసెంబ్లీ భూములకు హక్కులు కల్పించి పట్టాలి ఇవ్వాలన్నారు. డప్పు, చెప్పు కు నెలకు 4 వేల పెన్షన్ ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించినా 5 లక్షల కాకుండా 10 లక్షలు కేటాయించాలని కోరారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ఎస్‌సి సబ్ ప్లాను నిధులను కేటాయించి దళితవాడను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు కంపాలపల్లి వెంకటయ్య, పుల్లెంల యాదయ్య మాదిగ, పుల్లెంల ఏడుకొండలు మాదిగ, ఇంద్రపల్లి శీను, బరిగల యాదయ్య కొండపల్లి నరేష్ దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన గీత కార్మికుడు మల్లేశంను ఆదుకోవాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** గుండ్రాంపల్లి : తాటి చెట్టుపై నుంచి పడి గాయపడిన గీత కార్మికుడు అనంతుల మల్లేశం గౌడ్ కు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని తెలంగాణ గీత పనివారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చెందిన గీత కార్మికుడు అనంతుల మల్లేశం గౌడ్ సోమవారం కల్లు గీస్తుండగా తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడడం జరిగిందని పేర్కొన్నారు.మల్లేశం గౌడ్ నిరుపేద కుటుంబం కు చేసిన వ్యక్తి తాటి చెట్లు ఎక్కి కళ్ళు గీస్తే తప్ప జీనోపాధి లేదని అలాంటి కార్మికుడు తాటి చెట్టు మీదనుండి తీవ్ర గాయాలు కావడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత వృత్తిదారుల రక్షణ కోసం కాటమయ్య కిట్ల పంపిణీ చేస్తున్నామని హార్భాగంగా ప్రచారం చేస్తున్నారు తప్ప వాటిని గీతా కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. కాటమయ్య రక్షణ కిట్లు లేకపోవడం వల్ల ఎంతోమంది గీతా కార్మికులు రోజుకు ఒకరు చొప్పున తాటి చెట్టు పై నుంచి కిందపడి గాయాలు కావడం ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండాలంటే తక్షణమే కాటమయ్య కిట్లను పంపిణీ చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న గీతా కార్మికుల ఎక్స్ గ్రేషియా తక్షణమే చెల్లించాలని కోరారు.

# రైతుల భూమి కాజేసిన దేవాదాయ శాఖి అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నాంపల్లి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన సుమారుగా 100 మంది రైతులకు చెందాల్సిన భూమిని దేవాదాయ శాఖ కాజేసి నమోసానికి పాల్పడిన వ్యక్తుల, అధికారుల ఫై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తిరుమలగిరి గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ రైతులు మాట్లాడుతూ తిరుమల గిరి గ్రామానికి చెందిన 21 సర్వే నెంబర్ లలోని 254 ఎకరాల పైచిలుకు భూమిని దేవాదాయ శాఖ వారు ఈ/2630/97 ఫైల్ నెంబర్ తో ఒక నకిలీ డాక్యుమెంట్ తయారు చేసుకొని మోసపూరితంగా శ్రీరామ స్వామి దేవాలయం పేరున పట్టా పొందడం జరిగిందని తెలిపారు. వాస్తవానికి ఈభూమి సీతారామయ్య పంతులు శ్రీరామ స్వామికి చెందింది అతనికి ఈ భూమి పసునూరి బుచ్చయ్య దొర నుండి 1952 సంవత్సరం లో దాన గ్రహీతముగా వచ్చిందని తరువాత కాలంలో శ్రీరామ స్వామి ఊరు వదిలి వెళ్ళిపోయాడని తెలిపారు. అతని వారసులు ఎవరు ఈ భూమి గురించి రాకపోవడం మూలాన ఈ విషయం అలాగే మరుగున పడిపోయిందని రైతులు యధావిధిగా సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని వారి పేదరికం మూలంగా పట్టాల కొరకు ప్రయత్నం చేయలేదని. ఇది అదును గా చేసుకొని కొందరు వ్యక్తులు, అధికారులు కుట్ర పూరితంగా రైతులకు అన్యాయం చేయాలనే వక్ర బుద్ధి తో శ్రీరామ స్వామి పేరు చివరన దేవాలయం ను చేర్చి శ్రీరామ స్వామి దేవాలయం గా దొంగ కాగితాలు సృష్టించి 2006 సంవత్సరం లో 1997 సంవత్సరం లో ఓఆర్‌సి వచ్చి నట్లుగా రికార్డు సృష్టించి దేవాదాయ శాఖ పేరున భూమి ఎక్కించుకోవడం జరిగిందని మోసానికి పాల్పడిన వ్యక్తుల అధికారుల ఫై చర్య తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు తిరుమని లక్ష్మినారాయణ, గూని బోయిన చంద్రయ్య, శీలం పుష్పమ్మా, నాంపల్లి సైదులు, సత్తాయ్యాచారి తదితరులు ఉన్నారు.



## 'టోల్ ఫ్రీ ' నెంబర్‌ను సద్వినియోగం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మహిళల సహాయం, రక్షణ కోసం నిర్దేశించిన టోల్‌ఫ్రీ నెంబర్ 181ను సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో మమత అన్నారు. సోమవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మహిళలపై గృహహింస, పనిచేసే చోట వేధింపులు, లైంగిక వేధింపులు, వరకట్న వేధింపులకు పాల్పడితే వెంటనే 181కు ఫోన్ చేయాలని కోరారు. అదేవిధంగా ఆడపిల్లల అమ్మకం, అక్రమ రవాణా నివారణ కోసం సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం.181కు అందించాలన్నారు. చైల్డ్‌లైన్ హెల్ప్ కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1098కు ఫోన్ చేయాలన్నారు. అంగన్‌వాడి బాట కార్యక్రమం వల్ల 211 అంగన్‌వాడి కేంద్రంలో సుమారు 2,862 మంది పిల్లలు నమోదైనట్లు తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు అంగన్‌వాడి కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఆమె వెంట బ్లాక్ కోఆర్డినేటర్ కవిత ఉన్నారు.

## జిల్లా స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ సెలక్షన్స్‌లో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లా స్థాయి సౌత్ జోన్ అథ్లెటిక్స్ సెలక్షన్స్‌లో పట్టణంలోని సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ వారు సోమవారం నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన అండర్ 14, 16 బాలబాలికలకు సెలక్షన్స్‌లో తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. బి.వినోద్, డి.షాలిని, టి.పవిత్రలు ఆగస్టు 3,4న హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి సౌత్ జోన్‌కు ఆడనున్నట్లు తెలిపారు. అదేవిధంగా తమ విద్యార్థులు పలు క్రీడాంశంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎంపికయ్యారని అన్నారు. తమ పాఠశాలలోని విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో చురుకుగా పాల్గొంటారని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల కరస్పాండెంట్ శిరీషా, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## పెన్షన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఆగస్టు 1న హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్‌దారుల సూర్యాపేట జిల్లా సదస్సును విజయవంతం చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని టౌన్‌హాల్‌లో నిర్వహించిన ఆ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 1న హుజూర్‌నగర్‌లో జరిగే జిల్లా సదస్సుకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు తెలియజేశారు. అలాగే ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జనకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఖాసీం,చింత సతీష్,ఇందిరాల పిచ్చయ్య,పొనుగుపాటి లక్ష్మణ్‌రావు,రాపా రాణి,బంటు పుల్లయ్య,కాలం శ్రీనివాస్,గోగుల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మండల కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మర్రిగూడ మండల కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా వీసం సుందర్ నియామకమయ్యారు. సోమవారం మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సుందర్ కు నియామక పత్రాన్ని అందించారు. నియామకానికి సహక రించిన నాగరి ప్రీతం, బోడ స్వామి లకు ధన్యవాదాలు తెలి పారు. మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, పాల్వాయి అనిల్ రెడ్డి, బండి హనుమంతు, జగన్మోహన్ రెడ్డి, జగన్ రెడ్డి లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## చెక్కు అందజేత



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన పెద్ద గూడెం గ్రామానికి చెందిన బొక్క అంజి రెడ్డికి రూ.40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్య క్షులు పకీరు నర్సిరెడ్డి సోమవారం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఫకీరు మల్లారెడ్డి, మల్లేశం గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఉన్నారు.

## సిపిఐ(ఎం) జిల్లా కమిటీ విస్తృత సమావేశం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : చౌటుప్పల్ పట్టణంలో నేడు జరుగుతున్న సిపిఐ(ఎం) పార్టీ జిల్లా విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల గాని జయరాములు పిలుపునిచ్చారు. మోటకొండూర్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ప్రజా సమస్యలపై ఈ సమావేశంలో చర్చించి వాటి పరిష్కారం కోసం భవిష్యత్ ప్రణాళిక రూపొం దించుకోవడం జరుగుతుందని సమావేశంలో ఎంపిక చేయబ డిన పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కొల్లూరు ఆంజనేయులు, వడ్డెబోయిన మహేందర్, బందెల పోచయ్య, చీరాల ఉపేందర్, చెరుకు అనిల్, కొల్లూరి సుధాకర్, కొల్లూరి రమేష్, భైరపాక సర్వేయ్య, కొమ్మగాని దశరథ, కాలియా గోపాల్ పాల్గొన్నారు.

## బియ్యం అందజేత

**ప్రజాపక్షం/మోటకొండూరు** : మోటకొండూరు మండలం చాడ ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల మరణించిన అవన గంటి రేణుక కుటుంబ సభ్యులకు భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఈర్ల మైసయ్య ఆధ్వర్యంలో ఒక క్వింట బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మేస్త్రీలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వీసం అంజయ్య, దేవరాజు పోచయ్య, బోడ అంజయ్య, గద్దం జహంగీర్, అన్నబోయిన నరసింహ, దేవరాజు రమేష్, కోటం బిక్షపతి, పసుల బాలస్వామి, లక్ష్మయ్య మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## సుఖ ప్రసవానికి వ్యాయామం,యోగాసనాలు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : గర్భిణీ స్త్రీలు సుఖ ప్రసవం కోసం ప్రతిరోజు యోగాసనాలు, వ్యాయామం చేయాలని హైదరాబాద్ రోటరీ క్లబ్ డైరెక్టర్ నిహారిక, మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పైద్యాధికారి డాక్టర్ విజయ్ లు అన్నారు. బుధవారం మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంఘ మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ ఎమరాల్ అధ్యక్షులు బొట్ల సంపత్ సౌజన్యంతో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కడుపులో బిడ్డ పరిపూర్ణంగా ఎదగడానికి రోజువారి పాటించ వలసిన వ్యాయామాలు, యోగ ఆసనాలను నేర్పిస్తూ గర్భిణీ మహిళలు ప్రారంభం నుండి ఏలాంటి ఒత్తిడికి లోనవ్వ కుండా వైద్యుల సలహా పాటిస్తూ పౌష్టికమైన సమ తుల్య ఆహారాన్ని తీసుకుంటూ కాలానుగుణంగా వచ్చే ఫలాలను తీసుకుంటూ కడుపులో బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు తోడ్పడాలని సూచిం చారు. శీతల పానీయాలు సోషల్ మీడియాలో పలు సామాజిక మాధ్యమాలకు దూరంగా



ఉంటూ మంచిని మాత్రమే స్వీకరిస్తూ ప్రశాంత వాతావరణంలో గడపాలని సూచించారు. సంఘ మిత్ర వ్యవ స్థాపకులు బొట్ల సంపత్ మాట్లా డుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరింత విస్తరిస్తామని ఇందుకు సహక రించిన వైద్య బృందానికి అన్ని గ్రామాల ఆశా వర్కర్లకు సంఘమిత్ర సభ్యులకు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది గ్రామ ప్రముఖులు మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ రామ స్వామి, సంఘమిత్ర సభ్యులు భూమండ్ల బంగారి, రేగు రమేష్, భూమన్న ,శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అవగాహన

**ప్రజాపక్షం/గుండాల;** రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అవగాహన కలిగి ఉండాలని గుండాల మండల ఎస్ఐ సైదులు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించి మాట్లాడారు. రోడ్లపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల ప్రకారం ప్రయాణించాలని, సీటు బెల్ట్ ధరించాలని, బైక్‌పై ప్రయాణించే వ్యక్తులు హెల్మెట్‌లు ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గురై మరణించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో వాహనదారులు రోడ్లపైకి వచ్చే ముందు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టా మని రోడ్లపై వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలను నడి పిన, మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసు వారికి పట్టుబడినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ సైదులు వాహనదారులకు సూచించారు.

## చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఆర్య సమాజ మందిరంలో సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎండి.అహ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం ఖాసీం ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న ఫంక్షన్‌హాల్‌లో చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు మందకృష్ణమాదిగ హాజరవుతారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ పెంచాలని తలపెట్టిన పెన్షన్‌దారుల మహాసభను విజయ వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పెరిక శ్రీనివాస్, చైతన్య, కొమ్ము హరికుమార్, చిలుమల జలంధర్, వీరబోయిన సైదులు, మద న్‌నాయక్, పాల్వాయి సుధాకర్, ఖలీం, అప్సర్ శ్రీను, విజయ్, మధు, సుధాకర్, ఖాసీం, మాధ వరెడ్డి, నరసింహ, శ్రీనివాస్, రాజయ్య, సురేష్, సైదులు, ఖాసీం, శ్రీకాంత్, సతీష్, ఖాన్, వెంక న్న, రవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** విద్యా ర్థులు,యువత గంజాయికి,డ్రగ్స్ కి బానిసలై భవి ష్యత్తును నాశనం చేసుకోవద్దని,గంజాయి డ్రగ్స్ నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవా లని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంక టేష్ యువతకి పిలుపునిచ్చారు.సోమవారం రోజున భారత ప్రజాతంత్ర యువజన సమా(డివై ఎఫ్ఐ) నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్ ను నిర్మూలిద్దాం,ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ను నిషేధించాలని, జిల్లా లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని చేప ట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంది, ఈ సందర్భంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజి కాకతీయ డిగ్రీ కళా శాల దగ్గర జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజ రైన వెంకటేష్ మాట్లాడుతూ అనేకమంది విద్యా ర్థులు యువత గంజాయికి డ్రగ్స్ కు బానిసలుగా



మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవి నాయక్, మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మం పాటి శంకర్ యాత్ర సభ్యులు పుల్లెంల శ్రీకర్, గుండాల నరేష్, కట్ట లింగస్వామి, వడ్డగాని మహేష్, పొలాది కార్తీక్, కండె యాదగిరి, రాజేష్, సాయి తేజ, సుకు మార్, కిరణ్, రవి పాల్గొన్నారు.



## పేద ప్రజలకు గూడు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

**ప్రజాపక్షం/హాలియా:** అర్హులైన పేద ప్రజలకు కూడు, గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం కొత్తపల్లి గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తూ వారి అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం మాటల గారడీతో కాలం వెళ్లదీసిందే తప్ప ప్రజల అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, అలుగుల రమణారెడ్డి, నాగిరెడ్డి, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/హాలియా:** పోలీసు వ్యవస్థ పై ప్రజలలో నమ్మకం కల్పించడమే లక్ష్యంగా సేవలందిస్తామని హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని మారేపల్లి గ్రామంలో మిషన్ పరివర్తన్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ యువత సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. సమాజంలో జరుగుతున్న మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రధానంగా మత్తు పదార్థాల వాడకం ఎంత ప్రమాదమో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని దానిని సమాజంలో రూపుమాపేల యువత నడుం బిగించాలన్నారు. సైబర్ నేరాలపై యువత అవగాహన కల్పించుకోవాలని దానిని నిరీక్ష రాస్యులైన ప్రజలకు వివరించాల్సిన బాధ్యత యువతకు ఉందని తెలిపారు. గ్రామాలలో అపరిచితుల వివరాలు సేకరించి పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ శ్రీనివాస్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మ య్యలు అన్నారు.సోమవారం నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రా మంలో ఎస్ఎల్‌బిసి కాలువ నుంచి డి37 కాల్వకు నీటిని విడుద ల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఇప్పటికే నాట్లు వేశారని వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని డి37 కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని వారు పేర్కొ న్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నల్లగొండ నియోజకవర్గం అభివృద్ధిలో అన్ని రంగాలలో ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జూలకంటి వెంక రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పనస శంకర్, వజ్జ సత్యనారాయణ సత్యనారాయణ ,వద్దాల జానయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

